

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## నాడు-నేడు పనులు మరింత వేగవంతం కావాలి



**కోవూరు,అక్టోబం9 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేందుకు ప్రవేశపెట్టిన నాడు-నేడు పనులు మరింత వేగవంతం కావాలని జిల్లా పంచాయతీ అధికారిణి ఎం. ధనలక్ష్మి అన్నారు. కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు కోట్ల వ్యయంతో నిర్మాణం జరుగుతున్న భవన నిర్మాణాల పనులను శుక్రవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకం కింద చేపట్టే పనులు నాణ్యతా ప్రమాణాలతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఎంపీడీవో శ్రీహరి, మండల విద్యాశాఖ అధికారి రహీమ్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ తదితరులు ఉన్నారు.

**లబ్ధిదారులు సహకరించాలి** జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులు మరింత వేగవంతం అయ్యేలా సహకరించాలని జిల్లా పంచాయతీ అధికారిణి ఎం. ధనలక్ష్మి అన్నారు. కోవూరు మండలం కాలనీలో జరుగుతున్న నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులు ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా చేపట్టే నిర్మాణాలు నాణ్యతగా ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి చేపట్టాలన్నారు. జగనన్న కాలనీలోని లేఅవుట్ అధికారులు ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని నిర్మాణాలు సకాలంలో పూర్తయ్యేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

## మూడు చక్రాల వాహనాలకు దరఖాస్తు చేసుకోండి

**నెల్లూరుటౌన్,అక్టోబరు 14 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు,వయో వృద్ధుల సహాయ సంస్థ ద్వారా శారీరక వైకల్యం గల విభిన్న ప్రతిభావంతులకు మూడు చక్రముల మోటారు వాహనములు ఉచితముగా మంజూరుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతులు,వయావృద్ధుల సహాయ సంస్థ జిల్లా మేనేజర్ వి.నాగరాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.70శాతం,ఆపై శారీరక వైకల్యము,18సంవత్సరములు పైబడి 45యేళ్లలోపు.విద్యార్హత 10వ తరగతి ఉత్తీర్ణత పొంది,వార్షిక ఆదాయం 3లక్షల లోపు ఉన్న వారు,డ్రైవింగ్ లైసెన్సు కలిగిన వారు డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.ఏపిడిఏఎస్‌సిఏసి.ఏపి.జివోవి.ఇన్ నందు అక్టోబరు 31వ తేది లోగా దరఖాస్తు చేసుకుని ప్రతిని వనంతోపులోని విభిన్న ప్రతిభావంతులు,వయో వృద్ధుల సంక్షేమశాఖ కార్యాలయం నందు సమర్పించాలని కోరారు.వివరాలకు 0861-239581 నెంబరుకు సంప్రదించాలని కోరారు.

## మైనార్టీ గురుకులాల్లో ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం

**నెల్లూరుటౌన్,అక్టోబరు 14 ప్రభాతవార్త** జిల్లా మైనార్టీల సంక్షేమశాఖ ద్వారా మైనార్టీల విద్యార్థులకు జిల్లాలో ఖాళీ ఉన్న గురుకుల పాఠశాలలు,కళాశాలల్లో భర్తీకి అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖాధికారిణి ఎస్.కనకదుర్గా భవాని ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ముస్లీంలు, క్రిస్టియన్స్,బౌద్దులు, సిక్కులు, జైనులు,పారశీకులు ఖాళీలకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఏపిఆర్‌జెసి గుంటూరు నందు ఇంటర్ ఎంపీసి నందు 7ఖాళీలు,బైపీసి నందు 24ఖాళీలు,సిఇసి నందు 24 ఖాళీలు ఉన్నాయన్నారు. మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల నెల్లూరు నందు 5వ తరగతిలో 55ఖాళీలు,6వ తరగతిలో 46ఖాళీలు,7వ తరగతిలో 47ఖాళీలు,8వ తరగతిలో 23ఖాళీలు ఉన్నట్లు తెలిపారు.ఆసక్తి గల విద్యార్థులు సంబంధిత పాఠశాలలు,కళాశాలల్లో దరఖాస్తులను అందజేయాలని కోరారు.

# స్కానింగ్ సెంటర్లపై నిరంతరం నిఘా



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 14 ప్రభాతవార్త** జిల్లాలోని స్కానింగ్‌సెంటర్లపై నిరంతరం నిఘా వుంచాలని..ఎక్కడా లింగనిర్ధారణ జరక్కుండా చూడాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు వైద్యఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో జరిగిన జిల్లాస్థాయి మల్టీలెవల్ అప్రోప్రియేట్ అథారిటీ మీటింగ్ ఆన్ పీసీ ఎండ్ పిఎన్‌డిటీ చట్టం-1994-ఏఆర్‌టీ సరోగసీ చట్టం అమలుపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గర్భస్థ లింగనిర్ధారణ నేరమని దీనికి పాల్పడ్డవారిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జరుగుతున్న గర్భస్థ లింగనిర్ధారణ పరీక్షలు-స్కానింగ్ సెంటర్లపై నిరంతరం నిఘా వుంచాలన్న ఆయన అక్కడి రికార్డులను ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలన్నారు. లింగనిర్ధారణ చేయాలని అడగడం కూడా నేరమన్న చక్రధర్‌బాబు ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వివిధ కారణాల వల్ల ఇటీవల కాలంలో సరోగసీ విధానం వ్యాప్తి చెందుతోందన్న ఆయన దీనిపైనా నిఘా వుంచాలన్నారు. సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుంటూ గర్భస్థ లింగ నిర్ధారణ జరక్కుండా చర్యలు తీసుకోవాలన్న కలెక్టర్ మరోవైపు ఇందుకు సంబంధించి పూర్తిస్థాయిలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇక వైద్యాధికారులు కుటుంబ నియంత్రణపై ప్రత్యేకదృష్టి సారించాలన్న కలెక్టర్ ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో..మారుమూల ప్రాంతాలలో వైద్యాధికారులు, స్వచ్ఛంధసంస్థలు దీనిపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కాగా ఈ సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పెంచలయ్య, హెచ్ఒడి గైనకాలజిస్ట్ డాక్టర్ గీతాలక్ష్మి, పీడియాట్రిక్ డాక్టర్ మనోహర్, ప్రముఖ మెడికల్ ప్రాక్టీషనర్ డాక్టర్ ప్రభావతి, స్వచ్ఛంధసంస్థల ప్రతినిధి కవితారెడ్డి, దిశా పోలీస్‌స్టేషన్ సీఐ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి ముంగిటికే సంక్షేమ పథకాలు



**ఆత్మకూరు,అక్టోబర్14,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటి ముంగిటికే సంక్షేమ పథకాలు వచ్చి చేరుతాయని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం వెంకట్రావుపల్లి సచివాలయం పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి 1,2 వార్డుల పరిధిలో ముమ్మరంగా పర్యటించారు. ఈసందర్భంగా ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్న చిన్న కారణాల వలన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారి జాబితా సిద్ధం చేసి వారికి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి , వాలంటీర్లకు సూచించారు. అనంతరం సచివాలయంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంపై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది గ్రామీణప్రాంతాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి , తమ దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు.అభివృద్ధి పనులకోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి సచివాలయానికి అందజేస్తున్న నిధులతో పూర్తి చేసుకునేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రెండురోజుల్లో ప్రజలు తెలిపిన సమస్యలను ఆయా అధికారులతో రివ్యూ నిర్వహించి నిర్ణీత గడువులోపు పరిష్కరించేలా చూడాలని సూచించారు.

## పెన్నాకు పెరుగుతున్న వరద



**సంగం అక్టోబర్ 14 ప్రభాతవార్త** సంగం ఆనకట్ట వద్ద భారీగా చేరుతున్న సోమశిల వరదనీటిని తహాసిల్దారు జయవర్ధన్ పరిశీలించారు. సోమశిల నుండి 55 వేల క్యూసిక్కుల వరదనీరు వచ్చి చేరుతున్నట్లు ఆయన తెలిపారు.లోతట్టు ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని నదిలో దిగరాదని ఆయన హెచ్చరించారు.

## ఉపాధిపనుల్లో కూలీలను పెంచండి



**చేజర్ల,అక్టోబర్14,ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేసే కూలీల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని ఎన్‌ఆర్‌ఇజిఇఎస్ ఎపిడి ఉమాశంకర్ పేర్కొన్నారు. చేజర్ల ఎన్‌ఆర్‌ఇజిఎస్ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీల సంఖ్యను పెంచాలన్నారు. రోజువారీ కూలీ 250రూపాయలకు తక్కువ కాకుండా ఉండేలా పనులు చేయించాలని సూచించారు. గ్రామాల వారీగా కూలీల సంఖ్యను , జరుగుతున్న పనులపై ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన పనులను గుర్తించి వాటిని పూర్తిచేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రాధాన్యతాక్రమంలో పనులను గుర్తించాలని , అవసరమైన వాటిని వెంటనే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో ఎపిఒ వెంకటేశ్వర్లు, ఇసి , టిఎలు , ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ



**అనంతసాగరం,అక్టోబర్14,ప్రభాతవార్త:** అనంతసాగరం మండలం లోని జంగాలపల్లి మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, అనంతసాగరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలలోని అన్ని మౌళిక సదుపాయాలు , వసతులను , రికార్డులను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు బోధన, అభ్యసన, 10వ తరగతి విద్యార్థులకు అందించే మెళుకువలు , తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి దిశా నిర్దేశం చేశారు. అనంతసాగరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరిక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించి మండలానికి, ఉపాధ్యాయులకు , తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎం.బాలకృష్ణారెడ్డి, కలువాయి మండల విద్యాశాఖాధికారి జి.సుధీర్‌బాబు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న విచారణ -బ్యాంక్ లావాదేవీలపై జేసీ ఆరా



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 14 ప్రభాతవార్త** జిల్లా పౌరసరఫరాలసంస్థ మేనేజర్ కార్యాలయం వేదికగా జరిగిన జరిగిన నిధుల గోల్‌మాల్‌పై విచారణ కొనసాగుతోంది. విచారణాధికారి అయిన జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎస్‌బిఐ బ్రాంచ్‌కి వెళ్ళి పౌరసరఫరాలసంస్థ జిల్లా కార్యాలయానికి సంబందించిన లావాదేవీలపై ఆరా తీశారు. లీడ్‌డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డీఎం) శ్రీకాంత్‌ప్రదీప్‌ను కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌కు పిలిపించుకొని మాట్లాడిన జేసీ అనంతరం ఆయనతో కలిసి ఎస్‌బీఐ కలెక్టరేట్ బ్రాంచ్‌కు వెళ్ళారు. జిల్లా పౌరసరఫరాలసంస్థ మేనేజర్ కార్యాలయానికి సంబంధించి ఆ బ్రాంచ్‌ల జరిగిన లావాదేవీలపై ఆరా తీసిన జేసీ అక్కడి రికార్డులను పరిశీలించారు. కాగా పక్కదారిపట్టిన రూ. 29.79 కోట్ల రూపాయలను రికవరీ చేసేందుకై ఆ పనిచేసిన వ్యక్తుల ఆస్తులను నిషేదంలో వుంచాలని..క్రయవిక్రయాలు జరక్కుండా నిలిపివేయాలని...ఎటువంటి లావాదేవీలు జరక్కుండా చూడాలని కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు ఆదేశాలిచ్చినట్లు తెలుస్తోంది. ఇక ఆయా వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు చేసే విషయమై శుక్రవారం నాటికి కూడా ఓ స్పష్టత రాకపోవడం గమనార్హం. విచారణాధికారి అయిన జాయింట్ కలెక్టర్ విచారణా నివేదిక ఆధారంగానే వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని పోలీస్‌శాఖ అంటుండగా విచారణ పూర్తికాకపోవడంతో క్రిమినల్ కేసు నమోదు జాప్యమవుతోంది.

# మైనింగ్ కంపెనీలు పనిచేసేలా చర్యలు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 14 ప్రభాతవార్త** జిల్లాలో ప్రభుత్వం నుండి అనుమతులు పొంది ఉత్పత్తులను ప్రారంభించని మైనింగ్ కంపెనీలు త్వరగా మైనింగ్ పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు మైనింగ్ అధికారులను ఆదేశించారు. మైనింగ్ అధికారులు-మైనింగ్ లీజుదారులతో శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో సమావేశమైన కలెక్టర్ అనుమతులు మంజూరై పనులు ప్రారంభించిన మైనింగ్ కంపెనీలతో త్వరితగతిన పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇక లీజుకు తీసుకున్న క్వారీలు పనిచేయకపోవడానికి కారణాలను తెలుసుకోవాలని క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆయా క్వారీలన్నీ పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాగా ఈ సమావేశంలో జిల్లా మైనింగ్‌శాఖ డిప్యూటీ డైరక్టర్ సూర్యచంద్రరావు, అసిస్టెంట్‌డైరక్టర్ శ్రీనివాసరావు, కాలుష్యనియంత్రణమండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్‌తోపాటు క్వారీ లీజుదారులు పాల్గొన్నారు.

# జెన్కో ప్రైవేటీకరణను అడ్డుకుంటాం



**నెల్లూరు అక్టోబర్ 14, ప్రభాతవార్త-వైద్యం** దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రైవేటీకరణ చేసేందుకు రాష్ట్రం ఏపీ జెన్కో మేనేజ్మెంట్ టెండర్ల ప్రక్రియను నిర్వహించడం శోచనీయమని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఏపీ జెన్కో జేఏసీ, పరిరక్షణ కమిటీ సమావేశం అయ్యింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెండర్ల ప్రక్రియ నిలుపుదల, సీఎం పర్యటన సందర్భంగా ఆందోళన కార్యక్రమం చేపట్టాలని వారు నిర్ణయించారు. పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఎం.మోహన్‌రావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి, టీడీపీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి. శ్రీనివాసులురెడ్డి, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు కే.రాంబాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, తాళ్ళపాక. అనూరాధ, బొమ్మి.సురేంద్ర, ఆదిశేషయ్య, నక్క.మోహన్, ఎం.రవీంద్ర, భాస్కర్, సునీల్ పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత చేరువగా సచివాలయ సేవలు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 14 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన సచివాలయ వ్యవస్థ లక్ష్యసాధన దిశగా పనిచేయాలని..సచివాలయ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని నెల్లూరు నగరపాలకసంస్థ కమీషనర్ దామలచెరువు హరిత వార్డు కార్యదర్శులకు సూచించారు. జగనన్న భూహక్కు-రీసర్వేలకు సంబంధించి శుక్రవారం జిల్లాపరిషత్ కార్యాలయంలోని సమావేశమందిరంలో జరుగుతున్న శిక్షణా తరగతులను ఆమె పర్యవేక్షించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలన్నారు. డేటా ప్రాసెసింగ్ ద్వారా ప్రస్తుతం అందిస్తున్న జనన, మరణ, వివాహ, ఆదాయ ధృవీకరణపత్రాలకు సంబంధించిన సేవలతోపాటు నిర్దేశించిన ఇతర సేవలను సకాలంలో ప్రజలకు అందజేయాలన్నారు. వార్డు ఎడ్యుకేషన్-డేటా ప్రాసెసింగ్ కార్యదర్శులు విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలన్న హరిత ఏపీసేవ ఆన్‌లైన్ సేవల చలనాలు.ఇతర బిల్ పేమెంట్లు..ఓటీఎస్ పథకానికి సంబందించి వచ్చిన మొత్తాల చలనాలను ఏరోజు కారోజు ప్రభుత్వానికి జమ చేయాలన్నారు. కాగా ఈ శిక్షణా కార్యక్రమలో టౌన్‌ప్లానింగ్ సిబ్బంది, వార్డు ప్లానింగ్. అడ్మిన్, అమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాలో 201 మందికి ఉద్యోగావకాశాలు




**నెల్లూరు అక్టోబరు 14 ప్రభాతవార్త-విద్య** జిల్లా నైపుణ్యాభివృద్ధి శిక్షణాసంస్థ - సీడాప్- జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లూరు వెంకటేశ్వరపురంలోని ప్రభుత్వ బాలుర ఐటిఐలో జరిగిన జాబ్‌మేళాలో 201 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయి. మొత్తం 14 కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్‌మేళాలో పాల్గొనగా జాబ్‌మేళాకు హాజరయిన 669 మందిలో 201 మందికి ఉపాధి అవకాశాలు లబించడం గమనార్హం. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఉపాధికల్పనాధికారి సురేష్‌కుమార్, నైపుణ్యాభివృద్దిసంస్థ అధికారి విజయ్‌వినీల్‌కుమార్, డిఆర్‌డిఏ జేడీఎం హైమవతిలు ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత ఆసక్తి వున్న రంగాలలో శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు పొందాలన్నారు. అలాగే జాబ్‌మేళాలలను సద్వినియోగం చేసుకోవాలన్న వారు వచ్చిన ఏ ఉద్యోగంలోనైనా చేరాలన్నారు.

## నేడు ఫత్తేఖాన్‌పేట ఫీడర్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నెల్లూరు అక్టోబర్ 14 ప్రభాతవార్త–హరనాధపురం:** 33/11కెవి డైకాస్‌రోడ్డు సబ్‌స్టేషన్ పరిధిలోని 11కెవి ఫత్తేఖాన్‌పేట ఫీడర్ విద్యుత్ లైన్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయమేర్పడనున్నదని నెల్లూరు వెస్ట్–1 ఏఈ లక్ష్మీభాయ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలోని రైతు బజార్, ఫత్తేఖాన్‌పేట, టెకే 2మిట్ట తదితర ప్రాంతాలలో శనివారం ఉదయం 8గంటల నుండి మద్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని, వినియోగదారులు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ సహకరించాలని ఆమె కోరారు.

## బిసీల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం



**కందుకూరు టౌన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా తన్నీరు ఏడుకొండలు శుక్రవారం కందుకూరు మండలంలోని మోపాడులో జరిగిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మోపాడులో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నెల్లూరు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు షేక్.అజీజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్.అజీజ్ టిడిపి కందుకూరు ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు, తెదాపా రాష్ట్రకార్యనిర్వహక కార్యదర్శి శివరాంలు మాట్లాడుతూ బిసిల అభివృద్ధి టిడిపితోనే సాధ్యమవుతుందని జగన్‌కు మరొక్క చాన్స్ ఇస్తే రాష్ట్రం సర్వనాశనం అవుతుందని జగన్ మూడేళ్ల పాలనలో రాష్ట్రంలోని వ్యవస్థలన్నింటినీ భ్రష్టు పట్టించారని వారు విమర్శించారు. ఎవరికి ఏ అన్యాయం జరిగినా గొంతు విప్పి మాట్లాడే పరిస్థితి లేదని ఎవరైనా ధైర్యం చేసి మాట్లాడితే వారిపై కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నారని ప్రజలందరూ ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా అని ఎదురు చూస్తున్నారని, ఈసారి జగన్‌కు దిమ్మతిరిగేలా తీర్పు ఇస్తారని అన్నారు. అనంతరం వారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపుకు ప్రతిఒక్క తెలుగుదేశం కార్యకర్త కృషి చేయాలని వారు తెలియజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు, బీసీ సెల్ ఉపాధ్యక్షులు తన్నీరు ఏడుకొండలు ప్రమాణస్వీకారం చేయించి ఆయనకు నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షుడు మద్దసాని కృష్ణ, బెల్లంకొండ శ్రీనివాసరావు, రేవతి, దామా నాగమల్లేశ్వరరావు, బెల్లంకొండ సింగయ్య, పొడపాటి మహేష్, డాక్టర్ నరసింగరావు, సుబ్బయ్య, వెంకటే శ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఉచిత విద్యుత్ పథకాన్ని వ్యవసాయదారులు వినియోగించుకోవాలి



**గుడ్లూరు, అక్టోబర్14, ప్రభాతవార్త:** వైయస్సార్ ఉచిత విద్యుత్ ద్వారా వచ్చే సదుపాయాలను వ్యవసాయదారులు వినియోగించుకోవాలని కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జె.పద్మ జనార్ధన్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రైతులకు రైతుభరోసా కేంద్రాల ద్వారా ఎంతో సహాయసహకారాలు అందజేస్తున్నారని అదేవిధంగా విద్యుత్ సంస్థల ద్వారా ఉచిత విద్యుత్ ట్రాన్స్‌ఫారమ్స్ అందజేయడం ద్వారా రైతులకు తమ యొక్క పంటపొలాల్లో ఎటువంటి నష్టం వాటిల్లకుండా సరైన సమయంలో నీటిని వినియోగించుకోవచ్చునని, అదే విధంగా ఈ నూతన ట్రాన్స్‌ఫార్మర్ల ద్వారా విద్యుత్ సమస్యను అధిగమించవచ్చునని కావున ఈ అవకాశానిన రైతులందరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆయన అన్నారు. అనంతరం పలువురు రైతులకు ఉచిత విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను విద్యుత్ ఎండీ, చైర్మన్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎఈ అత్తంటి వీరయ్య ,గుడ్లూరు ఈఈ శ్రీనివాసరావు సూపరిండెంట్ ఇంజనీర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి ఆర్థిక సహాయం

**కందుకూరు టౌన్, అక్టోబర్ 14, ప్రభాత వార్త:** పట్టణంలోని 14వ వార్డుకు చెందిన కోరుకొండ హరిబాబు, శాంతిల చిన్న కుమారుడు రఘురామ్‌కు ఆటలాడుకునే సమయంలో కంటికి పెన్ను తగిలి గాయమైంది. అయితే ఆ బాబు ఆపరేషన్‌కు ఆర్థిక సహాయం కొరకు ఈ వార్డులోని తెలుగుదేశం కార్యకర్తలు విషయాన్ని ఇంటూరి రాజేష్‌కు తెలియజేయడంతో వెంటనే స్పందించిన ఇంటూరి రాజేష్ ఆ



కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులతో మాట్లాడుతూ మధురైలోని అరవింద్ హాస్పిటల్‌లో శస్త్ర చికిత్స చేయించుకోమని తనవంతు సహాయంగా ఈ ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు ఆపదలో ఉన్న కార్యకర్తలను ఆదుకొనడంలో మనోధైర్యం కల్గించడంలో నారా లోకేష్, నారాచంద్రబాబు నాయుడులు తనకు స్ఫూర్తి అని ఆయన అన్నారు.

## నూతన సాంకేతిక పద్ధతులపై అవగాహన

**కోవూరు, అక్టోబర్ 14 ప్రభాతవార్త :** వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పద్ధతులపై రైతులు మరింత అవగాహన పెంచుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరులోని రైతుభరోసా కేంద్రంలో శుక్రవారం మండల వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని చైర్మన్ ఎన్. హరిప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన నిర్వ



హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకేవైసీ చేసుకోవడం వలన రైతులకు అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా డ్రోన్‌ల ద్వారా రసాయనిక ఎరువులు పిచికారి చేసుకుంటే సమయంతో పాటు డబ్బు కూడా ఆదా అవుతుందన్నారు. రైతులు గ్రూపులుగా ఏర్పాటై సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను పొందాలన్నారు. అదేవిధంగా ప్రతి రైతు ఈ క్రాప్ నమోదు కూడా తప్పక చేసుకోవాలని , ఈ విషయంపై వారిలో అవగాహన పెంచేలా గ్రామాల్లోని వీఏఏలు తగు చొరవ తీసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యాక్షుడు నరసింహులురెడ్డి, మండల వ్యవసాయాధికారి ఇందిరావతి, రైతులు ఉన్నారు.

## నేడు పొదలకూరులో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పొదలకూరు అక్టోబర్ 14 ప్రభాతవార్త:** పొదలకూరు పట్టణంలో శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు పొదలకూరు విద్యుత్‌శాఖా ఏడి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని విద్యుత్ లైన్ల మరమ్మత్తులు చేపడుతున్న కారణంగా సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈ విషయాన్ని వినియోగదారులు గమనించాలని సూచించారు.

## నేడు గ్లోబల్ హ్యాండ్‌వాషింగ్ డే

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 14 ప్రభాతవార్త** చేతులు కడుక్కోవడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేసేందుకై ఏటా నిర్వహించే గ్లోబల్ హ్యాండ్‌వాషింగ్ డే శనివారం జిల్లావ్యాప్తంగా అమలుచేయాలని జిల్లా పంచాయితీ అధికారి ఎం.ధనలక్ష్మి ఒక ప్రకటనలో సూచించారు. ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు.ప్రాణాలను రక్షించుకొనేందుకు సురక్షితమైన..ప్రభావవంతమైన మార్గాలలో చేతులు కడుక్కోవడం అనేది ప్రముఖమైనదిగా పేర్కొన్న ఆమె ఈ నేపథ్యంలో శనివారం జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీలలో ఈ కార్యక్రమం అమలుచేయాలన్నారు.

## రెండవరోజూ కొనసాగిన పంచాయితీరాజ్ ఇంజనీర్ల నిరసన

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 14 ప్రభాతవార్త** న్యాయమైన డిమాండ్ల సాధనకై ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఇంజనీర్ల సంఘ సంయుక్త కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు జిల్లావ్యాప్తంగా పంచాయితీరాజ్ ఇంజనీర్లు రెండవరోజైన శుక్రవారం కూడా నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. నెల్లూరులోని పంచాయితీరాజ్ ఎస్‌ఈ కార్యాలయంలో, పాత జిల్లాపరిషత్ కార్యాలయ ఆవరణంలోని పిఆర్‌ఐ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంతోపాటు జిల్లావ్యాప్తంగా పంచాయితీరాజ్ ఇంజనీర్లు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావడం గమనార్హం.

## నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో శుక్రవారం 35 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న గ్రామ సచివాలయ నూతన నిర్మాణానికి సాంప్రదాయబద్ధంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీహరి మాట్లాడుతూ చేపట్టే ఈ నిర్మాణాలు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి సాగాలన్నారు. అదేవిధంగా నిర్మాణాలు కూడా వేగవంతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ పరమేశ్వరలింగం, గ్రామ సర్పంచ్ జెటిటట రాజగోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీఎన్నికలకు సంబంధించి నమోదు కేంద్రాలు ఏర్పాటు




**కోవూరు, అక్టోబర్ 14 ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటు నమోదుకు కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలోని తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరిలు తెలిపారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో దీనికి సంబంధించి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 7వ తేది లోగా పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటుకు సంబంధించి నమోదు చేసుకోవాలన్నారు. ఫారం–18, ఫారం–19 తీసుకుని పూర్తి చేసిన దరఖాస్తులను కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రహీమ్, తదితరులు ఉన్నారు.

## కులం చూసి కాదు గుణం చూసి ఎన్నుకోవాలి



**వింజమూరు, అక్టోబర్14, ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు ఎన్నికల్లో అభ్యర్థి కులం చూసి కాకుండా గుణం చూసి అభ్యర్థిని ఎన్నుకోవాలని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరులోని ఎస్‌విఎస్ కన్వర్షన్ ఫంక్షన్ హాల్లో వింజమూరు మండల టిడిపి క్లస్టర్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు పాల్గొన్నారు. ఈసందర్భగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. పార్టీ అధినాయకుడు చంద్రబాబు నాయుడు ప్రతి నియోజకవర్గంలో క్లస్టర్ సమావేశాన్ని నిర్వహించి నేతలకు దిశ నిర్దేశం చేయాలన్నారు. 25వేల మంది ఓటర్లకు ఒక క్లస్టర్ ఇన్‌చార్జ్‌గా నియమించాలన్నారు. 8మంది యూనిట్ ఇన్‌చార్జ్‌లను నియమించాలన్నారు. మండలంలోని బూత్ కమిటీ కన్వీనర్లను ఏర్పాటు చేసి బూత్‌ల వారీగా ఓట్లు వెరిఫికేషన్ చేయించాలన్నారు. సభ్యత్వాల నమోదు పెద్ద ఎత్తున చేయాలన్నారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి బలపరచిన అభ్యర్థి గెలుపుకోసం ఓటర్ల చేర్పులు ముమ్మరంగా చేయాలన్నారు. రాష్ట్రంలో అరాచకపాలన సాగుతుందని ఈ పాలనకు స్వస్తి పలకాలన్నారు. ప్రస్తుతం క్లస్టర్ యూనిట్ బూత్ కమిటీ సభ్యుల పనితీరునుబట్టి పార్టీ అధికారంలోకి వస్తే పార్టీ సముచిత స్థానం కల్పిస్తారన్నారు. నేతల మధ్య చిన్నపాటి మనస్పర్ధలున్నా సర్దుకుపోయి పార్టీ కోసం కష్టించి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో 2024ఎన్నికల్లో టిడిపిని గెలిపించి టిడిపి జెండాను ఉదయగిరి కోటపై ఎగురవేయాలన్నారు . తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఉదయగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పథంలో నడిచిందన్నారు. తన హయాంలోనే వింజమూరు, ఉదయగిరి లో 30పడకలు, 50పడకల హాస్పిటల్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. కావలి–సీతారామపురం రోడ్డుకు ప్రతిపాదనలు పంపి మంజూరు చేయించిన ఘనత తనదేనన్నారు . కావున ప్రజలు ఆదరించిన నాయకుడి దగ్గరకే పార్టీ వస్తుందన్నారు . ప్రస్తుతం క్యాడర్ ఉత్సాహంగా ఉందన్నారు. టిడిపి హాయంలో చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామస్థాయిలో వివరించాలన్నారు . 3700కోట్ల రూపాయల అభివృద్ధి టిడిపి హాయాంలో జరిగిందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ప్రస్తుత వైకాపా ఎమ్మెల్యే తీరుపై బొల్లినేని నిప్పులు చెరిగారు. నియోజకవర్గంలో పాలన పూర్తిగా కుంటుపడిందని , నాయకుడంటే చిల్లరపనులు, చిల్లర దండుకోవడం కాదని అభివృద్ధికోసం అహర్నిశలు పాటుపడాలన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును 50సార్లు కలిసి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడ్డానన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కనీసం నెల్లూరుదాటి వెళ్ళిన పరిస్థితి లేదన్నారు .ఇలాంటి నేతలు తన హయాంలో చెక్‌డ్యామ్‌ల్లో అవినీతి జరిగిందని గగ్గోలు పెట్టారన్నారు. వైకాపా హయాంలోనే అనేక రకాలు ఎంక్వయిరీలు వేసినప్పటికీ క్లీన్‌చిట్ ఇచ్చారన్నారు. జలదంకి లోని చిప్పలేరు వాగుపై ఏర్పాటు చేసిన చెక్‌డ్యామ్‌ను అప్పట్లో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఇతర రాష్ట్రాలకు ఇక్కడ జరిగిన చెక్‌డ్యామ్‌ల పనితీరును వివరించారన్నారు. కానీ ప్రస్తుతం నియోజకవర్గంలో మండలానికి ఒకరిద్దరు నాయకులను ఏర్పాటు చేసుకొని వారి ద్వారా వసూలుకు పాల్పడడం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. నియోజకవర్గంలో వైసిపిలో ఉన్న అనేకమంది నేతలు తనకు స్వయంగా ఫోన్ చేసి నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతి గురించి చెప్పుకొని రోధిస్తున్నా రన్నారు. ఇకనైనా ఈప్రాంత ప్రజలు అభివృద్ధి చేసే నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ చెంచలబాబు యాదవ్, ఉదయగిరి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్, వింజమూరు క్లస్టర్ ఇన్‌చార్జ్ దంతులూరి వెంకటేశ్వరరావ్, మండల టిడిపి అధ్యక్షుడు గొంగటి రఘునాధరెడ్డి, జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు , దుత్తలూరు మాజీ ఎంపిపి శ్రీకుర్తి రవీంద్రబాబు, సెంట్రల్‌బ్యాంక్ డైరెక్టర్ యారం కృష్ణయ్య, నాయకులు చల్లా శ్రీనివాసులు, కోడూరు నాగిరెడ్డి, గురజాల వాసునాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లు, ఆరికొండ శ్రీనివాసులు, మహబూబ్‌బాషా, గంగపట్ల వెంగయ్య, పాములపాటి మాల్యాద్రి , ఎంఎస్ నాయుడు, మాదినేని నరేంద్ర, అంకి పెద్దయ్య, మునగంటి తిరుపతాచారి, చావా మహేంద్ర, చెన్నుపాటి ప్రసాద్, మండాది మాల్యాద్రి , మండలంలోని అన్ని పంచాయతీల్లోని టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం మెరుగుకు చర్యలు



**వింజమూరు, అక్టోబర్14, ప్రభాతవార్త:** రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని వింజమూరు మేజర్ పంచాయతీ పరిధిలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టనున్నట్లు సర్పంచ్ నల్లగొండ్ల సృజన తెలిపారు. శుక్రవారం పంచాయతీ పరిధిలోని నేరేడుపల్లి లో పలు ప్రాంతాల్లో సర్పంచ్ స్వయంగా పర్యటించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచి తాగునీటి పైపుల లీకేజీలను అరికడతామన్నారు . గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై నివేదికను తయారు చేయించి నిధులు మంజూరు కాగానే పనులు శ్రీకారం చుడతామన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శీనయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫలితాలు వచ్చిన తర్వాతే సప్లిమెంటరీ పరీక్షలు

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 14 ప్రభాతవార్త:** విక్రమసింహపురి యూనివర్సిటీకి సంబంధించి మొదటి, రెండవ, మూడవ, నాల్గలవ సెమిస్టర్ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలు వచ్చిన తర్వాతే అడ్వాన్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరిపేలా చూడాలని ఎస్‌ఎఫ్‌ఐ ప్రతినిధులు శుక్రవారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. యూనివర్శిటీ వారు పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పరీక్ష పేపర్లు దిదకుండా..దిద్దినవి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నా



రన్న వారు ఐదవ సెమిస్టర్‌లో పరీక్షలు వ్రాసిన ప్రతి ఒక్క విద్యార్థి మోడ్రన్ ఫిజిక్స్‌లో ఫెయిల్ అయ్యారన్నారు. దీన్నిబట్టి చూస్తే ఉద్దేశపూర్వకంగా యూనివర్శిటీ అధికారులు ప్రవర్తిస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్న ఎస్‌ఎఫ్‌ఐ ప్రతినిధులు ఇక పలు సెమిస్టర్ పరీక్షలు ఎప్పుడో పూర్తయినా నేటికీ ఫలితాలు వెల్లడించడం లేదన్నారు. తాజాగా అడ్వాన్‌డ్ పరీక్షలు జరుపుతామని ప్రకటించడం విడ్డూరంగా వుందన్న వారు రీవాల్యుయేషన్ ఫలితాలు వెల్లడించాకే ఈ పరీక్షలు జరిపేలా చూడాలన్నారు.

## వెంకటేశ్వరపురం ఐటిఐలో రక్తదానశిబిరం

**నెల్లూరు అక్టోబరు 14 ప్రభాతవార్త–విద్య:** నెల్లూరు వెంకటేశ్వరపురంలోని ప్రభుత్వ బాలుర ఐటిఐలో శుక్రవారం రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదానశిబబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిఐ సిబ్బంది, విద్యార్థులు మొత్తం 86 యూని ట్ల రక్తాన్ని దానం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐటిఐ ప్రిన్స్‌పాల్ శ్రీధర్‌రెడ్డి ఈ సందర్భ ంగా మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. రక్తదానంపై వున్న అపోహలు ప్రతిఒక్కరూ తొలగించుకోవాలన్న ఆయన రక్తం దానం చేసిన నాలుగు రోజుల్లో తిరిగి శరీరంలో రక్తం ఉత్పత్తి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది కోట వంశీకృష్ణ, రాజేష్, రాజశేఖర్, రహంతుల్లాలతోపాటు రెడ్‌క్రాస్ మోటివేటర్లయిన భాస్కర్‌రావు, మధు, సాయిరామ్‌లు పాల్గొన్నారు.



## అర్బన్‌హెల్త్‌సెంటర్ ప్రారంభం

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 14 ప్రభాతవార్త:** నెల్లూరురూరల్ పరిధిలోని 20వ డివిజన్ –స్నేహనగర్‌లో రూ. 108 లక్షల నిధులో నిర్మించిన అర్బన్‌హెల్త్ సెంటర్‌ను జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ శుక్రవారం ప్రారంభిం చారు. కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోని ఏరాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైద్యఆరోగ్యరంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కరోనా కష్టకాలంలో



ప్రజలకు మెరుగైన వైద్యం అందించిన అర్బన్‌హెల్త్ సెంటర్లను మరింత మెరుగుపరిచే ప్రక్రియలో భాగంగా నూతన భవనం నిర్మించడం జరిగిందన్నారు. కాగా ఈ కార్యక్రమంలో నగర మేయర్ స్రవంతి, స్థానిక కార్పొరేటర్ చేజర్ల మహేష్, మునిసిపల్ కార్పొరేషన్ కో–ఆప్షన్ సభ్యులు హురియా, రూరల్ మహిళా అధ్యక్షురాలు చేజర్ల కవిత తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను వెంటనే పరిష్కరించండి

**చేజర్ల, అక్టోబర్14, ప్రభాతవార్త:** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అందిన అర్జీలకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని చేజర్ల మండల వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు .శుక్రవారం చేజర్లలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామసభను నిర్వహించారు. గ్రామసభలో గుర్తించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో సమస్యలపై అందిన వినతిపత్రాలను సంబంధిత శాఖ అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు , ఉపసర్పంచ్ ఉడతా పుల్లయ్య యాదవ్, ఎంపిడిఒ ఎన్.విజయలలిత, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి



**ఉలవపాడు, అక్టోబరు 14, ప్రభాతవార్త :** బాలికలు చదువుకుని అన్ని రంగాల్లో రాణించాలని సీడీపీఓ విజయకుమారి అన్నారు. ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలోని ఉలవపాడు సెక్టారు నందు అంతర్జాతీయ బాలికా దినోత్సవ వారోత్సాలను స్థానిక శ్రీసాయి స్కూల్ నందు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ విజయకుమారి పాల్గొని ప్రసంగించారు. మహిళా చట్టాల గురించి వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి తెలియజేశారు. చదువుకుని ఉన్నతంగా ఎదిగి అందరికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కే.కామేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్త పద్మ, హేమలత, సుస్మిత, తిరుపతయ్య, కోటేశ్వరమ్మ, గీతా, సావిత్రి, వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్ స్థలంలో ఆక్రమణలు తొలగించాలంటూ ఎంపీడీఓకు వినతి

**ఉలవపాడు, అక్టోబరు 14, ప్రభాతవార్త :** ఉలవపాడు గ్రామ పంచాయతీ ఏరియాలోని 2వ వార్డు నందు గల హైస్కూల్ స్థలంలో గ్రామ పంచాయతీకి సంబంధించిన ప్రభుత్వ స్థలంను కొందరు ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించి ప్రహరిగోడ నిర్మించారని శుక్రవారం స్థానిక ఎంపీడీఓకు వార్డు సభ్యురాలు సుభాషిణి వినతిపత్రం అందజేశారు. గ్రామ కార్యదర్శి బి.విజయమ్మ,



వీఆర్వో పద్మజ, సచివాలయం–2 కార్యదర్శి అజయ్‌బాబు, సచివాలయ సర్వేయర్ మురళి వీరందరి సమక్షంలో కొలతలు వేసి పంచాయతీ స్థలాన్ని నిర్ధారణ చేసి ప్రహరి గోడ నిర్మాణం చేసుకోవాల్సిందిగా తెలిపారు. అయితే మూడు రోజుల తర్వాత సచివాలయం సర్వేయర్ చూపించిన హద్దులు దాటి ఏడు అడుగులు పంచాయతీ స్థలంలో ప్రహరి గోడ నిర్మించారు. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన ప్రహరి గోడను తొలగించి భావితరాలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వ స్థలాలను రక్షించాలని గ్రామ ప్రజలు, 2వ వార్డు సభ్యురాలు ఊటుకూరి సుభాషిణి ఎంపీడీఓ చెంచమ్మకు వినతిపత్రం అందజేశారు.

## పక్కాగా ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 14 ప్రభాతవార్త** ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించిన ఓటర్ల నమోదు ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ముఖ్య నిర్వహణాధికారి విజయానంద్ ఆదేశించారు. శుక్రవారం వెలగపూడి నుండి నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో ఆయన ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల నమోదుపై దిశానిర్దేశం చేశారు. కాగా కలెక్టరేట్‌లోని ఎస్‌ఆర్‌శంకరన్‌హాల్‌లో జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్వో వెంకటనారాయణమ్మ, జిల్లాపరిషత్ సీఈఓ చిరంజీవి, డ్వామా పీడీ వెంకట్రావ్‌లు పాల్గొన్నారు.

## తెల్లగుంటలో తాగునీటి సరఫరా ట్యాంకర్ల పునరుద్ధరణ



**బిట్రగుంట, అక్టోబరు 14 ప్రభాతవార్త** బోగోలు మండలం తెల్లగుంటలో తాగునీటి ఎద్దడి నివారణకు వాటర్ ట్యాంక్ ద్వారా తాగునీటి సరఫరాను పునరుద్ధరించినట్లు ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ శ్రీనివాసరావు తెలిపారు. తాగునీటి సరఫరాని పునరుద్ధరణను ఇఇ ఆర్‌డబ్ల్యుఎస్ శ్రీనివాసకుమార్, డిఇ ఐ.వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు.

## వ్యవసాయ సలహా మండలి సమావేశం



**బిట్రగుంట, అక్టోబరు 14 ప్రభాతవార్త** బోగోలు మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో కావలి వ్యవసాయ శాఖ ఎడి కన్నయ్య మాట్లాడుతూ రబీ సీజన్‌కు ముందస్తు ప్రణాళిక,విత్తనాలు, ఎరువులు రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో వుంచడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయం ఎపిటియంయస్ రిసోర్స్‌పర్సన్ పి.హెచ్.రవిచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి సేద్యం నవధాన్యాలతో పంటలు పండించి భూమిని నిస్సారం కాకుండా కాపాడుకోవడం గురించి తెలియజేశారు. ఈ సమావేశంలో ఈక్రాప్ నమోదు, ఈకెవైసి చేయించుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. సమావేశంలో పశువైద్యాధికారి శ్రావణ్‌కుమార్, అభివృద్ధి సలహా మండలి సభ్యులు, రైతులు, వ్యవసాయ, వెటర్నరీ సహాయక కార్యదర్శులు పాల్గొన్నారు.

## సకాలంలో స్పందించిన పోలీసులు



**బిట్రగుంట, అక్టోబరు 14 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేటకు చెందిన ఓ మహిళ బెంగుళూరు నుంచి కప్పరాళ్ళతిప్ప వద్ద బస్సు దిగి మోటార్‌సైకిల్‌పై ఇంటి వెళ్తున్న సందర్భంలో మార్గమధ్యంలో ఆమె పర్సు గల్లంతైంది. దీనిపై ఆమె పోలీసులను ఆశ్రయించగా కొద్ది గంటల్లోనే పోలీసులుగాలించి బాధితురాలికి పర్సు అందజేశారు. తన పర్సులో ఎటియం కార్డులు, ఐడి కార్డులు, నగదు భద్రంగా పోలీసులు అందించినందుకు పోలీసులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## అనంతసాగరం ఎంపిడిఒకు సన్మానం



**అనంతసాగరం, అక్టోబర్ 14,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం ఎంపిడిఒ ఎ.మధుసూధన్‌రావును ఎఎన్ఎంలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మధుసూధన్‌రావ్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో మండలంలో ప్రతి ఒక్కరికి ధైర్యం చెపి పరెండు డోసులు వ్యాక్సిన్ 100శాతం పూర్తి ఎఎన్ఎంలు అందరి మన్ననలు పొందారు. సెలవులు లేకుండా తామే స్వయంగా కోవిడ్ బారిన పడినప్పటికీ ప్రజలకు సేవ చేసినందుకు అనంతసాగరం మండలం తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎం.రమేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శులు మోహన్‌కిషోర్, ఎన్.పుల్లయ్య, సిబ్బంది చంద్రమౌళిశర్మ , జాకీర్, ప్రజలు పాల్గొన్నారు .

## ఈక్రాప్‌కు ఈకెవైసి తప్పనిసరి



**వరికుంటపాడు, అక్టోబర్14,ప్రభాతవార్త:** పండించే పంటను ఈక్రాపు చేయించుకున్న ప్రతిరైతు తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాలని ఎ.డి.ఎ బాలాజీనాయక్ అన్నారు.శుక్రవారం మండలంలోని రామాపురం, తూర్పురొంపిదొడ్ల,గణేశ్వరాపురం రైతు బరోసా కేంద్రాలను ఎ.డి.ఎ తనిఖీచేసి పలు రికార్డులను పరిశీలించారు.అలాగే గతకొంతకాలంగా జరుగుతున్న ఈక్రాపు నమోదు ప్రక్రియను పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటను అగ్రికల్చరల్ అసిస్టెంట్లద్వారా ఈక్రాప్‌తో పాటు ఈకెవైసి చేయించుకోవాలని అలా నమోదుచేసుకుంటేనే పంటభీమా వర్తిస్తుందన్నారు.ఆర్.బి.కె కేంద్రాలలో రైతుల అవసరమైనఎరువులు,మందులు అందుబాటులో వుంచాలని సిబ్బందికి సూశించారు.వి.ఎ.ఎలు ఆర్.బి.కె కేంద్రాలలో రైతులకు అన్నివేళలా అందుబాటులో వుండాలని సూసించారు.ఈకార్యక్రమంలో ఎ.ఒ వెంకట సుబ్బారెడ్డి,ఎ.ఇ.ఒ సుధీర్,వి.ఎ.ఎలు వెంకటేశ్వర్లు,అనూషా,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సలహామండలి సమావేశం



**సీతారామపురం, అక్టోబర్14,ప్రభాతవార్త:** స్తానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో శుక్రవారం మండలస్తాయి వ్యవసాయ సలహామండలి సమావేశం జరిగింది.ఈసం దర్బంగా వ్యవసాయాధికారి పి.చెన్నారెడ్డి మాట్లాడుతూ పంటవేసిన ప్రతిరైతు ఈపంట నమోదు చేయించుకోవాలని కోరారు.సబ్సిడిపై డ్రిప్,స్పింక్లర్స్ అందజేస్తున్నట్లు తెలియజేశారు.రబీలో పంటల సాగుకు ఎరువులు రైతుబరోసా కేంద్రాలలో అంతుబాటులో వున్నాయని తెలిపారు.రబీలో మొక్కజొన్న,జొన్న పంటలకు అనుకూలమని చెప్పారు.ఈకార్యక్రమంలో విఎఎలు,రైతులు పాల్గొన్నారు.

## చెన్నూరురోడ్డు నివాసదారులకు నోటీసులు



**బుచ్చి అక్టోబర్ 14 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని చెన్నూరోడ్డులో నివాసాలు,వ్యాపారాలు చేసే వారికి మున్సిఫల్ అధికారులు నోటీసులు జారి చేశారు. 1965 నందలి సెక్షన్ 228 ననుసరించి హైకోర్టు ఉత్తర్వులు మేరకు ఈ నోటీసు జారి చేసినట్లు మున్సిపల్ అధికారులు నోటీసులో స్పష్టం చేశారు. నోటీసు అందిన 7 నరోజులలోపు బిల్డింగ్ యొక్క గ్రామ పంచాయితీ,లేదా నగరపాలక పంచాయితీ వారి నుండి పొందిన ప్లాను అ ప్రూవల్,రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు యొక్క బరిజనల్ కాపీని బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ వారికి చూపించి నకలు కాఫీలు అందజేయాలసినదిగా మున్సిపల్ అదికారులు కోరారు.స్పందించన ఎడల బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ వారు చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. అక్రమణలు తొలగించుటకు అయిన ఖర్చు కూడా భవన యజమానులు భరించుకోవాలని నోటీసులు సూచించారు.

**జఠిలమౌతున్న చెన్నూరురోడ్డు విస్తరణ** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని విస్తరణ వివాదం రోజురోజుకు జఠిలమౌతుంది. ఒకపక్క దెబ్బతింటున్న వ్యాపారాలు,మరోపక్క ఇండ్ల ముందు మురుగునీరు దీంతో చెన్నూరురోడ్డు అత్యంత దయనీయంగా తయారు అయింది.దీంతో నివాసాలు చేయలేక,వ్యాపారాలు కుంటుపడతుండడంతో చెన్నూరురోడ్డులో నివాసాలు ఉండేవారు నానా అవస్థలు పడుతున్నారు.నగరపాలక పంచాయితీ వారు,చెన్నూరు రోడ్డులో నివాసాలు వుండేవారు,వ్యాపారస్తులు ఇద్దరు సమన్వయంతో చర్చించుకొని సమస యకు పరిష్కారాం కనుగొనాలని పలువురు కోరుతున్నారు.ఇటువంటి సమస్యలు సున్నితంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## ప్రసన్నకుమార్‌ని పరామర్శించిన టీడీపీ నేతలు

**నెల్లూరు అక్టోబర్ 14, ప్రబాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ సౌత్‌మోపూరు గ్రామం అరుంధతి వాడలో నివాసం ఉంటున్న ప్రసన్నకుమార్ అనే యువకుడితో పరిచయం ఉన్న లక్ష్మిప్రసన్న అనే యువతి అతనిని బ్లేడుతో గొంతు కోసిందని అతని ఇంటి చుట్టుపక్కల ఉన్న బంధువులు అది గుర్తించి ఆయనను ఆసుపత్రికి తరలించారని తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జలదంకి.సుధాకర్, మాతంగి.కృష్ణలు తెలిపారు. శుక్రవారం నగరంలోని సర్వజన ప్రభుత్వాసుపత్రి (జీజీహెచ్)లో చికిత్స పొందుతున్న అతనిని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ ఆదేశాల మేరకు ఆ యువకుడిని వారు పరామర్శించి, అతని ఆరోగ్య పరిస్థితులను డాక్టర్ని అడిగి తెలుసుకుని ఆరోగ్య నిమిత్తం మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ని కోరామని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వడ్లమూ డి.రమేష్‌చౌదరి, ఎస్సీసెల్ నాయకులు జగన్మోహన్, పి.పెంచలయ్య, చెల్లా.భాస్కర్, శివకుమార్, నెరవేళ్ళ. బాలకృష్ణ, శ్రీనివాసులు, మళ్ళీ.కుమార్‌రాజా, దేవరకొండ.ప్రసాద్, వెంకటేష్, చిన్న పాల్గొన్నారు.

## తెలుగు వెలుగు పురస్కారాలకు దరఖాస్తు చేసుకోండి



**కావలి రూరల్, అక్టోబరు 14 ప్రభాతవార్త** తెలుగు వెలుగు సాహితీ వేదిక (స్వచ్ఛంద సేవా సంస్థ) తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ 10వ మహోత్సవ సంబరాలు 2022ను పురస్కరించుకొని జాతీయ తెలుగు వెలుగు పురస్కారాలను అందజేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ తెలుగు వెలుగు సాహితీ వేదిక రాష్ట్ర సమన్వయకర్త బ్రహ్మశ్రీ మాచవరం గౌరీ శంకరాచార్యులు తెలిపారు. ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. సాహిత్య, రచన, కవులు, కళాకారులు,సంగీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాటకం, జానపదం, మిమిక్రీ, అవధానం, విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముఖాభినయం, హరికథ, బుర్రకథ, రంగస్థల కళాకారులు, జ్యోతిష్యం, వాస్తు, యోగా, సామాజిక సేవ, క్రీడలు, షార్ట్ ఫిలిమ్, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ అభివృద్ధి గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలలో పనిచేస్తున్న వారు ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ పురస్కారాలకు దరఖాస్తు చేసుకునే వారు 7382592852, 9985275385 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## హ్యాపీ సేవా సంస్థ గౌరవ సలహాదారులుగా సిరాజ్ మొగల్



**కావలి రూరల్, అక్టోబరు 14 ప్రభాతవార్త** హ్యాపీ సేవా సంస్థ గౌరవ సలహాదారులుగా విశ్రాంత డిప్యూటీ తహశీల్దార్ సిరాజ్ మొగల్‌ను నియమించినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా తెలిపారు. ఎన్నో రంగాలలో విశేష అనుభవం వున్న సిరాజ్ మొగల్‌ను గౌరవ సలహాదారులుగా వుండడం సంతోషంగా వుందని తెలిపారు. ఆయన సలహాలు, సూచనలతో సంస్థను ముందుకు తీసుకెళ్లి పేద ప్రజలకు మెరుగైన సేవలందిస్తామని ఆయన తెలిపారు.

## పట్టుభద్రులు గెలుపుకు కృషి చేయాలి



**వెంకటాచలం అక్టోబర్ 14 ప్రభాతవార్త** పట్టభద్రులు ఎమ్మెల్సి అభ్యర్దులు గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని మండల భాజపా అధ్యక్షులు కుంచె శ్రీనివాసులు యాదవ్ తెలిపారు.పట్టుభద్రులు ఓటుకు ప్రతి గ్రామంలో కనీసం 20 ఓట్లు నమోదు చేయించాలని భాజపా కార్యకర్తలకు సూచించారు.గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సమిష్టిగా పని చేయాలన్నారు.2019,నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తి చేసిన పట్టుభద్రులు ఓట్లు దరాఖస్తు చేయించాలన్నారు.ప్రతి గ్రామంలో డిగ్రీ విద్యార్దులకు ఎమ్మెల్సి ఓటుపై అవగాహన కల్పించాలన్నారు.ఈకార్యక్రములో బిజెపి జిల్లా అల్లూరు ప్రసాద్‌నాయడు,మండల కార్యదర్శి పిల్లిపాకుల పెంచలయ్య,హసనాపురం శ్రీనివాసులు,వేణు రెడ్డి,గోత్తల నరేష్ తదితరులు పాల్గోన్నారు.

## దళితకాలనీలో గ్రావెల్ రోడ్ల చదును



జలదంకి,అక్టోబర్14,ప్రభాతవార్త: జలదంకి మండలం బ్రాహ్మణక్రాక కొత్త అరుందతీవాడలో లింక్‌రోడ్లకు గ్రావెల్‌తోలి రోలింగ్ చేయించినట్లు సర్పంచ్ ఇండ్ల సుధాకర్ ఒక ప్రకటనలో తెలియజేశాడు.ప్రస్తుత వర్షాకాలంలో దళితకాలనీలో బజారులలో అక్కడక్కడా నీరు నిలబడి పాదచారులకు ఇబ్బందులు కలుగుతున్న నేపద్యంలో గుర్తించి గ్రావెల్ వేశామని అనంతరం చదునుకు శ్రీకారం చుట్టామన్నారు.దీనివల్ల రొచ్చు,బురదమయం వంటి సమస్యలు తొలుగుతాయని ఆయన తెలిపారు.పంచాయతీలో పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి మరల్చి తగుచర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

## ఆకట్టుకున్న పోలంరెడ్డి భారీ ర్యాలీ

**కోవూరు, అక్టోబర్14,ప్రభాతవార్త:** కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా శుక్రవారం బాధ్యతలు చేపట్టనున్న రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీ ప్రతి ఒక్కరినీ ఎంతగానో ఆకట్టుకుంది. స్థానిక సాలుచింతల ప్రాంతం నుంచి ఓపెన్ టాప్ జీపులో మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తదితర నాయకులతో పాటు పోలంరెడ్డి దినేష్‌రెడ్డి చేపట్టిన ఈ భారీ ర్యాలీ కార్యక్రమానికి ప్రజల్లో మంచి స్పందన వచ్చింది. స్థానిక సాలుచింతల సెంటర్ ప్రాంతంలో మాజీ సర్పంచ్ తిరుమూరు అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలంరెడ్డిని, దినేష్‌రెడ్డిని భారీ పూలమాలతో సత్కరించారు. దారి పొడవునా మహిళలు హారతులిస్తూ, పూలజల్లు కురిపిస్తూ ఈ ర్యాలీ రాజుపాళెం వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలతో పాటు అధిక సంఖ్యలో అభిమానులు కూడా పాల్గొన్నారు.

## నేడు వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి పిడూరు రాక

**మనుబోలు, అక్టోబరు 14 ప్రభాతవార్త** రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి శనివారం మధ్యాహ్నం 3 గంటలకు పిడూరు విచ్చేస్తున్నారు. పిడూరు గ్రామంలో శని, ఆదివారాలు రెండు రోజులు గడపగడపకు కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. ఆ గ్రామ వైఎస్ఆర్‌సిపి నాయకులు మన్నెమాల సాయిమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మొదటి సారిగా మంత్రి హోదాలో కాకాణి వస్తుండటంతో ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా మంత్రి చేతుల మీదుగా పైలాన్ ఆవిష్కరిస్తున్నట్లు తెలిసింది. ఆస్ట్రేలియా వచ్చిన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని పలకరించేందుకు మండలంలోని అన్ని గ్రామాల నాయకులు శనివారం పిడూరు వచ్చేందుకు సిద్ధపడుతున్నారు. అలాగే పార్టీ నాయకులు బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, ముంగర రవీంద్రరెడ్డి, కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, చిట్టమూరు అజయ్‌కుమార్‌రెడ్డిలు మంత్రికి ఘనస్వాగతం పలికేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే పనిలో వున్నారు.

## వావిళ్లలో గ్రామసభ



**విడవలూరు అక్టోబర్ 14 ప్రభాతవార్త** విడవలూరు మండలం వావిళ్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ రాజేశ్వరమ్మ అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఈ గ్రామసభలో గ్రామాభివృద్ధికి కావలసిన నిధులు గురించి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాల గురించి చర్చించారు. సచివాలయ గోడ నిర్మాణం కొరకు ఎంపిపి నిధులు ఖర్చు చేయుటకు ఆమోదం తెలపడం,మినరల్ వాటర్‌ప్లాంట్ పంచాయితీలో విలీనం చేయడం వంటి నిర్ణయాలు తీసుకొని ఆమోదించారు.ఈ గ్రామసభకు ఎంపిటిసి తాతారమా పంచాయితీ కార్యదర్శి కిష్ణయ్య, వైఎస్ఆర్‌సిపి నాయకులు తాతా ప్రభాకర్, తెలుగుదేశం నాయకులు హరిరెడ్డి సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు హాజరైయ్యారు.

## మంత్రిని కలిసిన మాజీ సర్పంచ్



**మనుబోలు, అక్టోబరు 14 ప్రభాతవార్త** రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని అక్కంపేట మాజీ సర్పంచ్, వైసిపి నాయకులు నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం విజయవాడలో కలుసుకున్నారు. ఆస్ట్రేలియా నుండి ఆంధ్రాకి రాగానే మంత్రిని కిరణ్‌కుమార్‌రెడ్డి నేరుగా కలు సుకొని పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలకడం విశేషం.ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్‌రెడ్డితో ఆస్ట్రేలియా పర్యటన వివరాలు తెలుసుకున్నారు. ఆస్ట్రేలియా నుంచి వచ్చిన మంత్రి కాకాణికి నాయ కుల తాకిడి పెరిగింది.

## వాలంటీర్లకు దరఖాస్తుల ఆహ్వానం

**వింజమూరు, అక్టోబర్14,ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో ఖాళీగా ఉన్న గ్రామ వాలంటీర్ల పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ స్వరూపరాణి పేర్కొన్నారు. ఊటుకూరు - ఎస్సీ జనరల్ 1, చాకలికొండ - బిసి జనరల్ 2, వింజమూరు - బిసి జనరల్ 3, మహిళ -1, ఒసి జనరల్ 1, మహిళ-1 ఖాళీలున్నాయని అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. అభ్యర్థులు టెన్త్ పాసై ఉండాలని, 1-7-22 నాటికి 18నుండి 35సంవత్సరాల వయసు లోపు ఉండాలన్నారు. నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు వర్తిస్తాయన్నారు. దరఖాస్తులను 14,15 తేదీల్లో స్వీకరిస్తారని, 17న దరఖాస్తుల పరిశీలన, ఎంపిక ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులు 18నుండి విధుల్లో కి హాజరవుతారన్నారు.

## వాలంటరీ పోస్టులకు ధరఖాస్తులు



**ఉదయగిరి అక్టోబర్ 14 ప్రభాతవార్త** ఉదయగిరి పంచాయితీలో ఖాళీగాఉన్న రెండు గ్రామ వాలింటరీ పోస్టులకు ధరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతు మండల పరిధిలోని శకునాలపల్లి పంచాయితీ ఓసి జనరల్ ఒక పోస్టు, గండిపాళెం గ్రామంలో ఓసి జనరల్ ఒక పోస్టు ఖాళీగా ఉన్నాయని అన్నారు.అర్హత ఆసక్తి గల గ్రామ యువతి,యువకులు ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు.అక్టోబర్ 15 వ తేది వరకు ధరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. 17వ తేది ధరఖాస్తుల పరిశీలన, ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహిం చడం జరుగుతుందని 18 నియామకపత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ధరఖాస్తు చేసుకున్న అభ్యర్దులు జనవరి 1,2022 నాటికి 18 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాలలోపు కలిగి ఉండాలనిఅన్నారు.10 వతంగతి ఉత్తీర్ణులై గ్రామ పంచాయితీకి చెందిన అభ్యర్దులు మాత్రమే ధరఖాస్తులకు అర్హలని ఆయన తెలిపారు.

## కలిగిరిలో టిడిపి మండల క్లష్టరు సమావేశం

**కలిగిరి, అక్టోబర్14, ప్రభాతవార్త;** తెలుగుదేశంపార్టీ కలిగిరి మండల క్లష్టరు సమావేశం శుక్రవారం కలిగిరి బొల్లినేని క్యాంప్‌కార్యాలయంలో జరిగింది.ఉదయగిరి టిడిపి ఇన్చార్జీ బొల్లినేని వెంకట రామారావు ముక్య అతిదిగా పాల్గొన్న ఈసమావేశంలో మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు అధికసంక్యలో పాల్గొన్నారు. ఈసందర్బంగా రామారావు మాట్లాడుతూ ప్రతిఒక్క కార్యకర్త ఇప్పటినుండే కష్టపడి పనిచేయాలని 2024 ఎన్నికలగెలుపే ద్వేయంగా ముందుకు పోవాలన్నారు.పార్టీలోప్రతికార్యకర్త ఒక సైనికుడిగా పనిచేయాలని రాబోఏ యంయల్‌సి ఎన్నికల్లో టిడిఏ భలమేంటో చూపెట్టాలని పిలుపునిచ్చారు.

## మాదిగల సింహగర్జన మహాధర్నాను విజయవంతం చేయండి



**నెల్లూరుటౌన్,అక్టోబరు 14 ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణ సాధనకై నవంబరునెల 30వ తేదిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని తలపెట్టడం జరిగిందని మాదిగలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పందిటి సుబ్బయ్య పిలుపునిచ్చారు.మాదిగల సింహగర్జన మహా ధర్నా కార్యక్రమం కూడా అదే రోజు జరుగుతుందని పెద్ద సంఖ్యలో గ్రామస్థాయి నుంచి మాదిగలు కదిలి రావాలని ఆయన కోరారు.త్వరలో జరిగే శీతాకాలం సమావేశాల్లో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని,భారతీయ జనతాపార్టీ మాదిగలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర,తెలంగాణ మాదిగ సంఘాల ఆద్వర్యంలో న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మాదిగల సింహగర్జన మహాధర్నా కార్యక్రమం జరుగుతుందని ఈకార్యక్రమానికి హాజరై సుదీర్ఘకాలికంగా ఎస్సీ వర్గీకరణకు చేస్తున్న పోరాటంపై తాడోపేడో తెల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు.తెలుగురాష్ట్రాల నుంచి అత్యధిక సంఖ్యలో ఈకార్యక్రమానికి మాదిగలు హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

## పోలంరెడ్డి దినేష్‌రెడ్డి సభకు తరలిన టిడిపి నేతలు



**బుచ్చి అక్టోబర్ 14 ప్రభాతవార్త** కోవూరు నియోజవకర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జిగా పోలంరెడ్డి దినేష్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్బంగా బుచ్చిరెడ్డిపాళెం నుండి టిడిపి నాయకులు పెద్దఎత్తున తరలి వెళ్లారు.రాజుపాళెంలోని పిఎస్ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన సభకు బుచ్చి మండలం నుండి నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.టిడిపి నాయకులు నెల్లూరు దయాకర్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు ఎంవి శేషయ్య, బిసి జిల్లా నాయకులు బత్తల హరికృష్ణా,వింజం రామానాయుడు,తాళ్ల నరసింహస్వామి, బొమ్మ సుబ్బారెడ్డి,మైనార్టీ నాయకులు అక్తర్,షబ్బీర్,సర్దార్, వల్లూరు శ్రీనివాసులు,దశరద్,దుగ్గిశెట్టి హరినాద్,సోము కృష్ణారెడ్డి, మండలంలోని పలువురు టిడిపి నాయకులు పెద్ద ఎత్తున తరలి వెల్లారు.

## నేడే మర్రిపాడుకు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి రాక

**మర్రిపాడు, అక్టోబర్14,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మర్రిపాడుకు ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి శనివారం మధ్యాహ్నం 2గంటలకు వస్తున్నట్లు వైసిపి మండల కన్వీనర్ బొర్రా సుబ్బారెడ్డి తెలిపారు. ఐకెపి కార్యాలయ ప్రాంగణంలో పొదుపు మహిళలకు చేయూత వారోత్సవాల్లో భాగంగా చెక్కులు పంపిణీ చేస్తారన్నారు. మండలంలోని పొదుపు గ్రూపు సభ్యులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

**చిలకపాడులో గడపగడపకు మన ప్రభుత్వం** మండల పరిధిలోని చిలకపాడులో 14,15తేదీల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరుగుతుందన్నారు. 14వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు చిలకపా డులోని సచివాలయం , హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభిస్తారన్నారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుడతారన్నారు. ఈకార్యక్రమానికి మండలంలోని వైసిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

## బీరు బాటిల్‌తో దాడి చేసి బంగారు గొలుసు దోపిడి



**బిట్రగుంట, అక్టోబరు 14 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతలకు చెందిన నక్కా సునీత అనే మహిళ మెడలోని మూడు సవర్ల బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు దోచుకున్నారని బిట్రగుంట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ సంఘటనకు సంబంధించి బాధితురాలి ఫిర్యాదు మేరకు వివరాలు ఇలావున్నాయి. సునీత,పద్మ, సుజాత అనే మహిళలు కొండబిట్రగుంటకు వెళ్లే దారిలోని అడవిలో రాలిపోయిన ఎండు కట్టెలు తీసుకొస్తుండగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మోటార్‌సైకిల్‌పై వచ్చి తాము అటవీశాఖ సిబ్బంది అని అటవీ ప్రాంతం నుండి కట్టెలు తీసుకుపోవడం నేరమని హెచ్చరించారు. ఆపై వెళ్లినట్లు వెళ్లి వెనుక నుంచి సునీత మెడలో వున్న మూడు సవర్ల బంగారు గొలుసును ఇద్దరిలో ఒకరు లాక్కున్నారు. అతనిని పట్టుకు నేందుకు ప్రయత్నించగా మరోకరు బీరు సీసాతో తలపై తీవ్రంగా గాయపర్చారని పేర్కొన్నారు.ఈ విషయమై గ్రామస్తులకు తెలియజేయడంతో వైద్యచికిత్స నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించి బిట్ర గుంట ఎస్ఐ చినబలరామయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## గెలిచిరా అసెంబ్లీకి వెళ్దాం...పనితీరు బాగుంది !



**కావలి, అక్టోబరు 14 ప్రభాతవార్త** 'గెలిచిరా అసెంబ్లీకి వెళ్దాం.. .మీ పనితీరు బాగుంది...ఇంకా బాగా మెరుగుపర్చండి అంటూ టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కావలి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటికి కితాబు ఇచ్చారు.తాడేపల్లిలోని చంద్రబాబు నివాసంలో మాలేపాటి సుబ్బానాయుడుతో చంద్రబాబునాయుడు ఒకటిన్నర గంటపాటు ముచ్చటించారు. గురువారం జరిగిన ఈ భేటి కావలి నియోజకవర్గంలో తీవ్ర చర్చనీయాంశమైంది. కావలి నియో జకవర్గ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టి 8 నెలలైందని మా లేపాటి ఆయన దృష్టికి తెచ్చారు. స్పందించిన చంద్రబాబునీ పనితీరు చాలా బాగుందని, రానున్న మూడునెలల్లో వైసిపి పార్టీ పాలనపై ప్రజలకు బాగా అవగాహన కల్పించి ప్రజా మద్దతు కూడగట్టుకోవాలని మాలేపాటిని కోరినట్లు టిడిపి నేతలు చెబుతున్నారు. చంద్రబాబుతో సాగిన ఒకటిన్నర గంట పాటు చర్చల్లో కావలి నియోజకవర్గంలో వైసిపి ఆగడాల అరాచకాలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు మాలేపాటి చెప్పడాన్ని తెలుస్తోంది. కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం బావుటా ఎగిరేలా చేపట్టాల్సిన కార్యక్రమాలపై మాలేపాటికి అవగాహన కల్పించినట్లు ప్రచారం. గెలిచిరా అసెంబ్లీకి వెళ్దాం అన్న చంద్రబాబు మాటలతో కావలి టిడిపి క్యాడర్ ఆనందోత్సాహాల్ని వ్యక్తం చేసింది. మాలేపాటి ఆనందోత్సాహాలలో వున్నట్లు క్యాడర్ బహిరంగంగా చెబుతోంది. మరో రెండు నెలలో మళ్లి కలుద్దామని మాలేపాటికి చంద్రబాబు చెప్పినట్లు తెలిపారు. కావలి నియోజకవర్గంలోని టిడిపి క్యాడర్‌లోని పరిస్థితుల్ని, కొంతమంది వ్యక్తుల పేర్లు చెబుతూ ఎలా పనిచేస్తున్నారని అడిగినట్లు ప్రచారం. చంద్రబాబు భరోసాతో కావలి టిడిపి టికెట్ మాలేపాటికి ఖరారైందన్న ప్రచారాన్ని టిడిపి నేతలు జోరుగా సాగిస్తున్నారు.

## తుమ్మలపెంట రోడ్డులో యంకె టీషాప్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**కావలి, అక్టోబరు 14 ప్రభాతవార్త** కావలి పట్టణ తుమ్మలపెంట రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన యంకె టీషాపును శుక్రవారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టీ కమ్మదినాన్ని ప్రజలకు రుచి చూపించి వ్యాపారాన్ని బాగా అభివృద్ధి చేసుకోవాలని షాపు యజమానిని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి సేవాదళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, శ్రీశైలం దేవస్థానం బోర్డు కమిటీ సభ్యుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, వైసిపి నేత వేమిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర న్యాయవిభాగ కమిటీ ఉపాధ్యక్షులుగా పోట్లూరి



**కావలి, అక్టోబరు 14 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ న్యాయవిభాగ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కావలి పట్టణ సీనియర్ న్యాయవాది, సీనియర్ టిడిపి నేత పోట్లూరి శ్రీనివాసులు శుక్రవారం మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో చంద్రబాబు సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా పోట్లూరి ఈ పదవికి వన్నెతెస్తానని కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయానికి అహర్నిశలు పాటుపడతానని తెలిపారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెంన్నాయుడు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



**నెల్లూరురూరల్, అక్టోబరు14 ప్రభాతవార్త** రూరల్ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు రూరల్ పరిధిలో రెండవ విడత గడపగడపకూ – మనప్రభుత్వం కార్యక్రమం 21వడివిజన్‌లోని ఉప్పుకట్టవీధి నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామి ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పధకాలను వివరించారు. స్థానిక పమస్యలు పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. కార్పోరేటర్ మూలే విజయ భాస్కర్‌రెడ్డి తదితర అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వపు డీఎంహెచ్‌ఓపై విచారణ



**నెల్లూరు అక్టోబర్ 14, ప్రభాతవార్త-వైద్యం** దాదాపు ఏడెనిమిదేళ్ళ క్రితం జిల్లా వైద్య ఆరోగ్యశాధికారిగా పనిచేసి రిటైర్డ్ అయిన డిఎంహెచ్ఓ మాశిలామణి, నాటి సూపరింటెండెంట్ మీరావళి, అనాటి సిబ్బంది రమణమ్మ, రసూల్ తదితరులపై వైద్యశాఖ అడిషనల్ డైరెక్టర్ అనిల్‌కుమార్ విచారణ చేపట్టారు. అడిషనల్ డైరెక్టర్ శుక్రవారం సంతపేటలోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో అప్పట్లో పని చేసిన వారిని పిలిపించి విచారణ చేశారు. అప్పట్లో చట్టవిరుద్ధంగా ప్రమోషన్లు, డిప్యూటేషన్లకు సంబంధించి భారీ ఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు వచ్చాయి. పలు పత్రికల్లో కథనాలు కూడా వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో మాశిలామణి తదితరులకు రిటైర్డ్ అయినా పెన్షన్ ఇప్పటి వరకు రాలేదు. శాఖాపరమైన కేసు అలాగే పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో వారిపై అడిషనల్ డైరెక్టర్ అనిల్‌కుమార్ విచారణ చేసి వారి నుండి రాతపూర్వకంగా విచారణ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం.పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్‌ను సందర్శించిన స్వీడన్ బృందం




**నెల్లూరురూరల్, అక్టోబరు14 ప్రభాతవార్త** నగరంలోని మెడికవర్ హాస్పటల్‌ను స్వీడన్ బృందం శుక్రవారం సందర్శించింది. స్వీడన్‌లోని మెడికవర్ హాస్పటల్ సస్టయినబిలిటి విభాగాధిపతి జెన్నిఫామ్‌బ్లాడ్, కార్పోరేట్ ఫైనాన్స్ అధికారి నీరజ్, కార్పోరేట్ హెచ్‌ఆర్వో ఉమామహేశ్వరరావులు సందర్శించిన వారిలో ఉన్నారు. వివిద విభాగాలను సందర్శించిన స్వీడన్ బృందం ప్రతినిధులు వైద్యబృందం, సిబ్బందితో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, సహజసిద్ద వనరులను ఉపయోగించి కాలుష్యాన్ని నివారించవచ్చున్నారు. అంతేకాకుండా విద్యుత్‌ను ఆదా చేయవచ్చని సూచించారు. వర్షపు నీటిని మంచినీటిగా మార్చవచ్చున్నారు. దేశంలోనే సస్టయినబిలిటి హాస్పటల్‌గా నెల్లూరు మెడికవర్‌ను తీర్చిదిద్దుతామని హామి ఇచ్చారు. స్వీడన్ బృందాన్ని వైస్‌ప్రెసిడెంట్ మహేశ్వరరెడ్డి సత్కరించారు. రొమ్ము కాన్సర్ అవగాహన మాసం సందర్భంగా పింక్ రిబ్బన్‌ను జెన్నిఫామ్‌బ్లాడ్ ఆవిష్కరించారు. కార్పోరేట్ రీజనల్ హెచ్‌ఆర్ ఉమామహేశ్వరరావు, సెంటర్‌హెడ్ డాక్టర్ గణేష్‌నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తీసుకున్న అప్పు అడిగినందుకు ప్రాణమే పోయింది




**కోవూరు,అక్టోబరు14 ప్రభాతవార్త :** తీసుకున్న అప్పు అడగడమే ఆ వృద్ధుడు చేసిన పెద్ద నేరం. తన దగ్గర తీసుకున్న అప్పు 600 రూపాయలు ఎప్పుడు ఇస్తావు అని అడిగినందుకు పటాన్ ఖాన్‌బాషా(62) మృతిచెందిన సంఘటన నేతాజీనగర్ సమీపంలో ఉన్న దర్గా ప్రాంతంలో శుక్రవారం నెలకొంది. కోవూరు ఎస్సై వెంకటేశ్వరరావు కథనం మేరకు.. కోవూరుకు చెందిన ఖాదర్‌బాషా అనే యువకుడు చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగించే పటాన్ ఖాన్‌బాషా వద్ద 600 రూపాయలు అప్పు తీసుకున్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఖాన్‌బాషా .. ఖాదర్‌బాషను తన దగ్గర తీసుకున్న 600 రూపాయలు ఇవ్వమని గట్టిగా అడిగాడు. ఈ సందర్భంగా ఇరువురు మధ్య వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఖాదర్‌బాషా ఖాన్‌బాషా గుండెల మీద గట్టిగా కొట్టడంతో నేలపై పడి అక్కఇకక్కడే మృతిచెందాడు. ఈ మేరకు సంఘటనా స్థలాన్ని కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన నేతాజీనగర్ ప్రాంతంలో శుక్రవారం సంచలనం కలిగించింది. 600 రూపాయల కోసం వృద్ధుడి ప్రాణాలు తీసిన ఆ యువకుడిని కఠినంగా శిక్షించాలని స్థానికులు డిమాండ్ చేశారు.

## నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేలా దృష్టి



**కోవూరు,అక్టోబరు14 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులు మరింత వేగవంతం కావడమే కాకుండా నాణ్యతగా నిర్మించేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిణి ఎం. ధనలక్ష్మి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం మండలంలోని అన్ని శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. జగనన్న కాలనీలో తొలి దశలో మంజూరైన గృహాలు ఈ నెలాఖరులోగా మొత్తం బేస్‌మెంట్‌లు పూర్తికావాలన్నారు. అదేవిధంగా లబ్దిదారుల్లో అవగాహన కల్పించి నిర్మాణాలు సకాలంలో పూర్తయ్యేలా లేఅవుట్ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం లబ్దిదారులకు ఇసుక, సిమెంట్, స్టీలు ప్రభుత్వమే సరఫరా చేస్తుందని లబ్దిదారులు నిర్మాణాలు వేగవంతం అయ్యేందుకు సహకరించాలన్నారు.లబ్దిదారులకు పొదుపు ద్వారా 35 వేల రుణాలు అందించేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. నెలాఖరుకు మండలంలో ప్రారంభం కాని స్థలాలు ఉండడానికి వీలు లేదన్నారు. ఈ దిశగా లేఅవుట్ అధికారులు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ విషయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నిర్లక్ష్యం చూపకుండా లబ్దిదారులతో సమన్వయం చేసుకుని సకాలంలో పూర్తయ్యేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జగనన్న స్వచ్ఛ సంకల్పం కింద గ్రామాలు స ్వచ్ఛ గ్రామాలుగా తయారయ్యేందుకు ప్రజలు సహకరించాలన్నారు. నెల్లూరు జిల్లాలో కలెక్టర్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని ప్రవేశపెట ఇటన అక్షర చైతన్యం కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లు తగు చొరవ తీసుకుని అన్ని గ్రామాలు నూరుశాతం అక్షరాస్యత సాధించేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా లేఅవుట్ వారీగా అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సమీక్షలో ఎంపీడీవో శ్రీహరి, గృహ నిర్మాణ శాఖ ఏఈ భాస్కర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## మరోసారి జగన్‌మోహన్‌రెడ్డికే పట్టాభిషేకం



**బుచ్చి అక్టోబర్ 14 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలు,సంక్షేమపథకాలకు విశేష స్పందన లభిస్తుందని మరోసారి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు పట్టాభిషేకం చేసేందుకు సిద్దంగా ఉన్నారని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు.మునులపూడి, రెడ్డిపాళెం గ్రామాలలో గడపగడపకు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ఇప్పటి వరకు 22 సచివాలయాల పరిధిలో 19 వేల 7 వందల గడపలు తిరిగినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశానుసారం ఎమ్మెల్యేలందరు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గడపగడపకు కార్యక్రమానికి విశేషస్పందన లభిస్తుందని అన్నారు. అవ్వా,తాతాలు చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఒక్క మునులపూడి గ్రామంలోనే సంక్షేమ పథకాలకు 7 కోట్లా 77 లక్షల రూపాయాలు సంక్షేమ పథకాలకు ఇవ్వడం జరిగిందని అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమపథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ జెండాను పెట్టుకున్న వారి ఇంటికి కూడా వెళ్లి సంక్షేమధకాలు అందజేస్తున్నట్లు చెప్పారు.9 సంవత్సరాలలో చంద్రబాబునాయుడు చేసిందని శూన్యమని అన్నారు. కార్పోరేటు స్కూల్స్ యజమానులతో కుంభకై ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేశాడని విమర్శించారు.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నాడు-నేడు కింద పాఠశాలలన్ని అద్భుతంగా తయారైయ్యాయని ప్రశంసించారు. జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు పెద్ద పీట వేశారని అన్నారు.ఈకార్యక్రమంలో భాగంగా మునులపూడి గ్రామంలో 25 కోట్లా 30 లక్షలు పొదుపు మహిళలకు రుణాలు అందజేశారు. హరిజనవాడలో టిటిడి ఆద్వర్యంలో 10 లక్షల రూపాయాలతో దేవాల యం నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. బ్రిడ్జికి కోటి 50లక్షలు మంజూరు చేసినట్లు వివరించా రు. ఈకార్యక్రమంలో నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి,ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు,జొన్నవాడ దేవస్దానం చైర్మన్‌పుట్టా సుబ్రమణ్యం నాయుడు, మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, టంగుటూరు మల్లికార్జునరెడ్డి,తహసిల్దారు ప్రమీలా, ఎంపిడిఒ నరసింహరావు, ట్రాన్స్‌కో ఏడి శ్రీనివాసులు,ట్రాన్స్‌కో ఏఇ సురేష్,పంచాయితీరాజ్ ఏఇ శ్రీనివాసులురెడ్డి,మునులపూడి సర్పంచ్ రమణారెడ్డి, కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం,చీర్ల ప్రసాద్‌యాదవ్, రాచూరు సత్యనారాయణ, బెల్లం మల్లారెడ్డి,డాక్టర్ షేక్ అల్లాబక్ష, మోర్ల మురళీకత్తిమహేష్,గ్రామ కార్యదర్శి రమణమ్మ,పద్రిబాబు,పలువురు వైకాపానాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడవున్ల వద్ద పటిష్టమైన భద్రత : కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 14 ప్రభాతవార్త** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు భద్రపరచబడ్డ గోడవున్ల నిరంతరం నిఘా వుంచడంతోపాటు పటిష్టమైన భద్రతావ్యవస్థ ఏర్పాటుచేయాలని జిల్లా కలెక్టర్-జిల్లా ఎన్నికల అధికారి కేవీఎన్‌చక్రధర్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా శుక్రవారం ఆయన నెల్లూరు ఆర్‌డిఓ కార్యాలయ ఆవరణంలోని ఈవీఎం గోడవున్‌ను పరిశీలించారు. రాజకీయపార్టీల ప్రతినిధులతో గోడవున్‌లో భద్రపరచబడ్డ ఈవీఎంలను పరిశీలించిన ఆయన అక్కడి రిజిస్టర్‌లో సంతకాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంలు వున్న గోడవున్ వద్ద గట్టి భద్రత ఏర్పాటు చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఆర్‌డిఓ మలోల, నెల్లూరుఅర్బన్ తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ ఆషర్, రాజకీయపార్టీల ప్రతినిధులయిన ప్రవీణ్‌కుమార్ (బిజెపి), విజయ్‌కుమార్‌రెడ్డి (వైసీపీ), రసూల్ (టీడీపీ) తదితరులు పాల్గొన్నారు.

## ట్రైనీ డిపిఓ సౌజన్య జిల్లాకు కేటాయింపు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 14 ప్రభాతవార్త** జిల్లా పంచాయితీ అధికారిగా ఎంపికైన సౌజన్యనుశిక్షణ నిమిత్తం నెల్లూరుజిల్లా కేటాయించారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన నియామకాలలో భాగంగా ప్రభుత్వం భర్తీ చేసిన ఒక్క జిల్లా పంచాయితీ అధికారి పోస్టుకు విశాఖపట్నంకు చెందిన సౌజన్య ఎంపికైంది. పంచాయితీశాఖకు సంబంధించి ఏడాదిపాటు శిక్షణ పొందాల్సిన ఈమెకు నెల్లూరుజిల్లా కేటాయించారు. స్దానికసంస్ధల పరిపాలన,అభివృద్ధి తదితర అంశాలపై ఈమె నెల్లూరులోనిజిల్లా పంచాయితీకార్యాలయం వేదికగా శిక్షణపొందనున్నారు.శుక్రవారం జిల్లా పంచాయితీ కార్యాలయంలో జిల్లా పంచాయితీఅధికారి ఎం.ధనలక్ష్మి ఈమెకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

## టిడ్కో లబ్దిదారులకు త్వరితగతిన రుణాలు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 14 ప్రభాతవార్త** జిల్లాలో టిడ్కో గృహాలు మంజూరయిన లబ్దిదారులకు బ్యాంకర్లు వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు సూచించారు. టిడ్కో రుణాలపై శుక్రవారం సాయంత్రం క్యాంప్ కార్యాలయంలో ఆయన వివిధ బ్యాంక్‌ల ప్రతినిధులు-అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టిడ్కో లబ్దిదారులకు సంబందించి వివిధ బ్యాంక్‌లకు ఇచ్చిన లక్ష్యాల విషయమై ప్రతి వారం పురోగతి కనపడాలన్నారు. అవసరమైన డాక్యుమెంట్లు అందజేసిన లబ్దిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలన్న చక్రధర్‌బాబు నిర్దేశిత లక్ష్యాలను అందుకొనేందుకు బ్యాంకర్లు వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇందుకోసం ప్రతిరోజూ ప్రత్యేకంగా సమయాన్ని కేటాయించుకొని వారాంతపు లక్ష్యాలను సాధించాలన్నారు. టిడ్కో రుణాలు విరివిగా అందించి జిల్లాను ముందంజలో నిలపాలన్న చక్రధర్‌బాబు లక్ష్యాన్ని మించి రుణాలను అందజేసిన కెనరాబ్యాంక్, ఎస్‌బీఐ, ఏపీజీబీ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులను అభినందించారు. కాగా ఈ సమావేశంలో నెల్లూరు నగరపాలకసంస్థ కమీషనర్ హరిత, లీడ్‌డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్‌ప్రదీప్, మెప్మా పీడీ రవీంద్ర, టిడ్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమాశంకరశాస్త్రి, కావలి మునిసిపల్ కమీషనర్ శివారెడ్డి, వివిధ బ్యాంక్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గుడ్లదొనలో చేతబడి కలకలం

**కలిగిరి, అక్టోబర్14, ప్రభాతవార్త;** కలిగిరి మండలం పడమర గుడ్లదొనలో చేతబడి కలకలంతో ప్రజలు భయభ్రాంతులౌతున్నారు.పోలీసులు తెలిపిన ప్రకారం వివరాల్లోకి వెళ్తే పడమర గుడ్లదొన కాలనీల్లో ప్రజలు శుక్రవారం ఉదయాన్నే పనులకోసం బయటకు వెళ్లారు. తరువాత పనులు ముగించుకొని ఇళ్లకు చేరగానే ఓ ఇంటిముందు పసుపు,కుంకుమతో ముగ్గువేసి చిన్న లబ్బరు బొమ్మకు చుట్టూ సీలలు గుచ్చి అక్కడ ఉంచి ఉండడం ప్రజలు గమనించారు. ఇది ఎవరో చేతబడి చేసినవారి పనేనని బయపడి వీదుల్లోకి పరుగులు తీశారు. దీనికి సంభందించిన కొత్తవ్యక్తి ఎవరైనా కనిపిస్తారేమోనని గ్రామంలో వెతికినా కనిపించలేదు. వెంటనే కలిగిరి పోలీసులకు పిర్యాదుచేశారు. గ్రామానికి చేరుకున్న పోలీసులు జరిగిన విషయమై ఆరా తీసున్నారు.గ్రామంలోకి ఎవరైనా కొత్తవ్యక్తులు వచ్చిన ఆదారాలకోసం పోలీసులు సమాచారాన్ని సేకరిస్తున్నారు. కాలనీ ప్రజలు భయపడుతుండడంతో పోలీసులను గ్రామంలోనే ఉంచినట్లు యస్ఐ సూర్య ప్రకాష్‌రెడ్డి తెలిపారు.

## కామాక్షితాయి బంగారు సరుడు బహుకరణ



**బుచ్చి అక్టోబర్ 14 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి అమ్మవారికి నెల్లూరుకి చెందిన సిహెచ్ వెంకట సుబ్రమణ్యం,కళ్యాణి దేవస్దానంలో జరుగు శ్రీవార్ల నిత్య కల్యాణంలో గంగా కామాక్షి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకరించుటకు 36 గ్రాముల 446 మిల్లీ గ్రాముల బంగారు సరుడు సమర్పించారు.ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీసుబ్రమణ్యం నాయు డు,ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, దాతల గోత్రనామాలతో పూజలు చేయించి శేషవ స్త్రాలు అంద జేశారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత



**ఆత్మకూరు, అక్టోబర్14,ప్రభాతవార్త:** పెన్నానదిలో సరదాగా ఈతకు వెళ్ళి మృత్యువాతకు గురైన లోకేష్‌కుటుంబానికి ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి చేయూతనిందించారు. శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లిలో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాధిత కుటుంబసభ్యులకు మేకపాటి గౌతంరెడ్డి ఫౌండేషన్ తరపున 25వేల రూపాయల నగదు సాయాన్ని అందజేశారు. గతనెల 13న అప్పారావుపాళెం బ్రిడ్జి సమీపంలో సరదాగా ఈతకు వెళ్ళి మృతిచెందిన లోకేష్ కుటుంబ సభ్యులను ఆత్మకూరు జిల్లా వైద్యశాలలో పరామర్శించిన ఎమ్మెల్యే అండగా ఉంటామని వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈనేపథ్యంలో బాధిత కుటుంబానికి చేయూతగా తమ మేకపాటి గౌతంరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే మేకపాటి తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.